ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
బుధవారం | 16 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 5



# 17 నుంచి భూ భారతిపై అవగాహన సదస్సులు

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

3



## ప్రభుత్వ ఆసుపత్రిలో సాయి భోజన్

### బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ

**బెల్లంపల్లి,ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలుదాతలు సిరికొండ సమ్మయ్య ఐలమ్మ,మహేందర్,నిరోష సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు . ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ..మిగతా 2లో

# ఒడిశాలో సింగరేణి నైనీ బొగ్గు బ్లాక్ ప్రారంభం

13 దశాబ్దాల చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రంలోకి సింగరేణి
గనిని లాంఛనంగా ప్రారంభించనున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి
ఏడాదికి కోటి టన్నుల బొగ్గు ఉత్పత్తి సామర్థ్యం గల అతి పెద్ద గని
గని జీవితకాలం 38 ఏళ్ళు
సీఎండీ ఎన్.బలరామ్ వెల్లడి



**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 15,(ప్రజాజ్యోతి):** సింగరేణి సంస్థ తన 13 దశాబ్దాల చరిత్ర లో తొలిసారిగా ఇతర రాష్ట్రంలో బొగ్గు తవ్వకాన్ని ప్రారంభించనుంది. ఒడిశా రాష్ట్రంలోని అంగూల్ జిల్లాలో సింగరేణి సంస్థకు కేటాయించిన నైనీ బొగ్గు బ్లాక్ ను నేడు (ఏప్రిల్ 16వ) రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు వర్చువల్ గా ప్రారంభించనున్నట్లు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రం వరకే పరిమితమై బొగ్గు గనులు నిర్వహిస్తున్న సింగరేణి ఇప్పుడు నైనీ బొగ్గు బ్లాక్ ద్వారా ఇతర రాష్ట్రాల్లోకి ..మిగతా 2లో

# పారదర్శకంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు



### ఎంపీ గడ్డం వంశీకృష్ణ

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి): ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కొరకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమాభివృద్ధి పనులను పారదర్శకంగా అమలు చేస్తూ అర్హులైన లబ్దిదారులకు పథకాలు ఫలాలు అందించే విధంగా అధికార యంత్రాంగం సమన్వయంతో కృషి చేస్తామని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. మంగళవారం కాజీపేట-బల్లార్ష సెక్షన్ ఎల్.సి. నం.57లో జిల్లాలోని రవీంద్రఖని-మంచిర్యాల మధ్య రైల్వే లైన్ 226/16-18 కి. మీ వద్ద నిర్మించిన రైల్వే ఓవర్ బ్రిడ్జ్ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వివేకానంద, రోడ్లు-భవనాల శాఖ ఎస్.ఈ. కె.రాము, క్యాతన్పల్లి మున్సిపల్ కమీషనర్ రాజులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తూ పారదర్శకమైన పాలన అందిస్తుందని, రాష్ట్ర అభివృద్ధిలో ప్రతిష్టాత్మకమైన నిర్ణయాలు తీసుకుంటుందని ..మిగతా 4లో




## ఒడిశాలో సింగరేణి నైనీ బొగ్గు బ్లాక్ ప్రారంభం

**మొదటి పేజీ తరువాయి...**

అడుగు పెట్టడాన్ని ఒక చరిత్రాత్మక ఘట్టంగా పేర్కొన్నారు.

### తొమ్మిదేళ్ల సుదీర్ఘ నిరీక్షణ...

2016 మే నెలలో ఈ గనిని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారు సింగరేణికి కేటాయించినప్పటికీ, అన్ని రకాల అనుమతులు సాధించి, గనిలో తవ్వకం ప్రారంభించడానికి తొమ్మిదేళ్ళ సుదీర్ఘ కాలం నిరీక్షించాల్సి వచ్చింది. చివరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రత్యేక చొరవ చూపుతూ అప్పటి కేంద్ర బొగ్గు శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని, ప్రస్తుత బొగ్గు శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డిని కలిసి విజ్ఞప్తులు చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఒడిశా రాష్ట్రంలో ప్రత్యేకంగా పర్యటించి ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రితోనూ, సంబంధిత అధికారులతోనూ సంప్రదింపులు జరిపి గని ప్రారంభానికి మార్గం సుగమం చేశారు. దీంతో చివరికి సింగరేణీయుల చిరకాల స్వప్నం సాకారమైంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ వల్ల సింగరేణికి అతిపెద్ద బొగ్గు బ్లాక్ లభించింది. తద్వారా వార్షిక అధికోత్పత్తి సాధనకు మార్గం సుగమమై సంస్థ ఆర్థిక పటిష్టతకు దోహదపడనుంది.

### నైనీ బొగ్గు బ్లాక్ విశేషాలు

ఈ గనిలో 340.78 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు తవ్వితీయటానికి అవకాశం ఉంది. ఈ గని లో ఉత్పత్తి పూర్తిస్థాయికి చేరుకుంటే ఏడాదికి 10 మిలియన్ టన్నులు అనగా కోటి టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతుంది. సింగరేణిలో ప్రస్తుతం ఉన్న 17 ఓపెన్ కాస్ట్ గనుల కన్నా ఇదే అతి పెద్ద గని కానున్నది. ఏడాదికి కోటి టన్నుల చొప్పున 38 సంవత్సరాల పాటు ఈ గని నుండి బొగ్గు తవ్వి తీయనున్నారు. తెలంగాణలో ప్రస్తుతం గల సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లో ఒక టన్ను బొగ్గు తవ్వి తీయడానికి సగటున 12 టన్నుల ఓవర్ బర్డెన్ (పై మన్ను) తొలగిస్తుండగా ఈ గనిలో మాత్రం ఒక టన్ను బొగ్గుకు కేవలం రెండున్నర క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తీస్తే సరిపోతుంది. ఈ గని సింగరేణికి లాభదాయకమైనదే అని భావిస్తున్నారు. ఈ గనిలో మేలైన జీ-10 రకం నాణ్యమైన బొగ్గు లభిస్తోంది. ఈ గనిలో, ఓవర్ బర్డెన్ తొలగించడానికి, బొగ్గు తవ్వకానికి బొగ్గు రవాణాకు సంబంధించి ఇప్పటికే కాంట్రాక్ట్ లను అప్పగించారు. ఇక్కడ ఉత్పత్తి చేసే బొగ్గును ప్రస్తుతం రోడ్డు మార్గం ద్వారా సమీపంలోని జరపడ రైల్వేసైడింగ్ కు రవాణా చేసి ,అక్కడి నుండి వినియోగదారులకు సరఫరా చేయనున్నారు. ఈ ప్రాంతంలో గల ఇతర బొగ్గు కంపెనీలతో కలిసి ఒక ప్రత్యేక 60 కిలోమీటర్ల రైలు మార్గాన్ని నిర్మించడం కోసం కూడా ప్రయత్నాలు ప్రారంభించారు. మరో మూడేళ్లలో ఇది కార్యరూపం దాల్చే అవకాశం ఉంది. నైనీ బొగ్గు బ్లాకు కోసం మొత్తం 2255 ఎకరాల భూమి సేకరించారు. దీనిలో 1935 ఎకరాల అటవీ భూమి, 320 ఎకరాల ప్రభుత్వ, ప్రైవేట్ భూమి ఉంది.



## ప్రభుత్వ ఆసుపత్రిలో సాయి భోజన్

**మొదటి పేజీ తరువాయి...**

ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ సూచించారు ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు రాజేశ్వరి,జేరిపోతుల చంద్రకళ సేవకులు పోతరాజుల తిరుపతి, భోగె మహేష్, రామగుండం సరళ, ముక్కెర శ్యామల, హన్విక, సిరికొండ కీర్తన్, సహస్ర, పాల్గొన్నారు మరియు దాతలు ,తదితరులు పాల్గొన్నారు.

# రైతు పొలాలకు నీరు అందించాలి





### రైతులకు నీరు అందించని కొమరం భీం ప్రాజెక్ట్

### రైతుల కోసం నిర్మించిన ప్రాజెక్ట్ నేడు రైతన్నలకు నీళ్ళు ఇవ్వని పరిస్థితి

**కొమరం భీం జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 ప్రజాజ్యోతి** జిల్లాలో అతిపెద్ద ప్రాజెక్టు కొమురం భీం ప్రాజెక్ట్ సాగు తాగు నీటి కోసం నిర్మించిన ప్రాజెక్టు రైతన్న పంటలకు నిరంధించని పరిస్థితి కొమురం భీం ప్రాజెక్ట్ నాసిరకం నాణ్యత లోపంతో నిర్మాణం చేపట్టిన సదరు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల గత ప్రభుత్వాల వైఫల్యాల వల్ల రైతు పంటలకు నీళ్లందించని వైనం ప్రజల అవసరాల కోసం సాగు తాగు నీరు అందించాలని లక్ష్యంతో నిర్మించిన కొమరం భీం ప్రాజెక్ట్ నేడు ప్రాజెక్ట్ కిందున్న పంట పొలాలకు వేసవికాలంలో నీరు అందించని ప్రాజెక్టు అధికారుల తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్న స్థానిక రైతన్నలు ఇప్పటికైనా జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ప్రాజెక్టుకు ఏర్పడ్డ ప్రమాద నివారణలు చేపట్టి కాలువల మరమ్మత్తులు చేపట్టి రైతన్న పంట పొలాలకు నిరందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



## పోషణ పక్వాడపై అవగాహన సదస్సు

**వాంకిడి, ఏప్రిల్ 15( ప్రజా జ్యోతి)** వాంకిడి మండల కేంద్రమైన వాంకిడి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కుమారి అధ్యక్షతన పోషణ పక్వాడ కార్యక్రమంపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్ వైజర్ కుమారి మాట్లాడుతూ పిల్లలు, కౌమారదశలో ఉన్న బాలికలు, గర్భిణులు, పాలిచ్చే తల్లుల పోషకాహార లోపాలను తగ్గించడానికి వారి ఆరోగ్యాలను మెరుగుపరచడానికి ప్రతి సంవత్సరం నిర్వహించే కార్యక్రమం పిల్లల జీవితంలో మొదటి వెయ్యి రోజులపై దృష్టి సారిస్తారాని, ఇది పిల్లల అభివృద్ధికి కీలకమైన కాలం అని అన్నారు. పోషణ పక్వాడ కార్యక్రమం 15 రోజులపాటు ఏప్రిల్ 8 నుంచి 22 వరకు జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు,పిల్లలకు అందించే పోషక పదార్థాలతో అందించే ఆహారాన్ని సధ్వినియోగించు కోవాలన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీకి శ్రీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం సోషల్ వర్కర్ డో%శీ%గ్రి.ప్రవీణ్ కుమార్,పంచాయతీ కార్యదర్శి శివ,పోషణ అభియాన్ బ్లాక్ కో ఆర్డినేటర్ తౌపిక్,ఎస్ ఎస్ ఎఫ్ పి.కో ఆర్డినేటర్ నరేష్, ఏ ఎన్ ఎం రుక్మిణి మరియు అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## సోనూర్లే పూరషోత్తం ఏకైక పుత్రిక వివాహా వేడుకలు

సోనూర్లే పురుషోత్తం పుత్రిక వివాహంలో పాల్గొన్న అఖిల భారత మాలి మహా సంఘా రాష్ట్ర అధ్యక్షులు ఉప అధ్యక్షులు మరియు వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ గుర్నులే నారాయణ రోజు అనగా మంగళవారం తేదీ 15.04.2025 రోజున కోమటి గూడా గ్రామనీకు చెందిన సోనుర్లే పూరషోత్తం గారి ఏకైక కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూ వారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌ శ్రీ గుర్నులే నారాయణ అఖిల భారత మాలి మహా సంఘ రాష్ట్ర ఉప అధ్యక్షులు నారాయణ ఈ యొక్క కార్యక్రమంలో సమేల మాజీ సర్పంచ్, మండోకర్ దాదాజీ, మాజీ ఎంపిటిసి హనుమంతు, రమేష్,సామెల రమేష్ మాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పోలీసులు మీకోసం

**బేజ్జూర్ ఎప్రిల్ 15(ప్రజాజ్యోతి)** మండలకేంద్రంలో శ్రీ రంగనాయక స్వామి ఆలయం సమీపంలో పోలీసులు మీకోసం లో బాగంగా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు చలివేంద్రం ఏర్పాటు చేశారు.ఎస్సై ప్రవీణ్ కుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామన్నారు.వేసవిఎండలకు వివిధ గ్రామాల ప్రజలు వస్తుంటారు దాహార్తి తీర్చటానికి ఏర్పాటు చేశామని తెలిపారు.

# 17 నుంచి భూ భారతిపై అవగాహన సదస్సులు

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 15, (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ధర ణీ స్థానం లో భూ బారతి చ ట్టం రూపొందించింది. ఈ సం దర్భంగా రైతులకు న్యాయం చేసే కార్యక్రమం లో బాగంగా భూ భారతి ఆర్ ఓ ఆర్ చట్టం , ఇందిరమ్మ ఇళ్లు, త్రాగునీరు మూడు అంశాల పై జిల్లా కలె క్టర్ రాజర్షి షా, ఐటిడిఎ పిఓ ఖుష్బూ గుప్తా, అదనపు కలె క్టర్ శ్యామలాదేవి లతో కలిసి సంబంధిత అధికారులు, తహ సీల్దార్లు తో మంగళవారం కలె క్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా భూ భారతి చట్టం అమలు పై అధికారు లకు క్లుప్తంగా వివరించి ఈ నెల 17 వ తేదీ నుంచి 30 వ తేదీ వరకు అన్ని మండలాల్లో అవగాహన కార్యక్రమాలు ని ర్వహించాలని అన్నారు.జిల్లా లో ఇందిరమ్మ ఇండ్ల పథకం లో బాగంగా 948 గృహాలకు మార్కింగ్ చేయగా ,అందులో 100 మంది లబ్ధి దారులు బె స్మెంట్ నిర్మాణం చేసుకోవడం జరిగిందని తెలిపారు. మొత్తం ఇల్లు 2,148 మంజూరు అయి నట్లు తెలి పారు. అనంతరం త్రాగునీటి సమస్యల పై సమీ క్షించారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ యువరాజ్, జడ్పీ సీఈఓ జితెందర్ రెడ్డి, హౌసిం గ్ పీడీ, తహసీల్దార్లు, సంభంది త అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న 7 వారం మజ్జిగ పంపిణీ

జన్నారం (ప్రజా జ్యోతి ) ఏప్రిల్ 15 యువ నాయకుడు ముడుగు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం వార సంత లో మజ్జిగ పంపిణీ కార్యక్రమం గత 7వ వారల నుండి కొనసాగుతుంది. వేసవి కాలం లో వార సంత కు వచ్చే వివిధ గ్రామలకు చెందిన ప్రజల దాహర్తి ని తీర్చేందుకు స్వచ్ఛందంగా మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు ముడుగు ప్రవీణ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో పొనకల్ మాజీ ఎంపిటిసి రాగుల శంకర్,మాజీ వెంకటేశ్వరరావు సత్తన్న , గుట్ల రాజేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఇచ్చోడలో అగ్ని మాపక వారొత్సవాలు

**ఇచ్చోడ రూరల్ ఎప్రిల్ 15, (ప్రజా జ్యోతి)** ఇచ్చోడ అగ్నిమాపక కేంద్రం అద్వర్యంలో అగ్నిమాపక వా రోత్సవాలలో భాగంగా మండ ల కేంద్రం లో అగ్నిప్రమాదాల నివారణ పై అవగాహన కార్య క్రమం నిర్వహించారు. తెలం గాణ రాష్ట్ర విపత్తుల స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో అగ్ని మాప క వారోత్సవాలలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ అగ్నిమాపక కేంద్రం చే మండల కేంద్రం లో మంగళవారం అగ్ని ప్రమాదం జరగకుండా తీసుకో వాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు వెంటనే డయల్ 101 పోన్ చేయాలని సూచించారు. అగ్ని ప్రమాదం సంభవించి నపుడు స్పందించ డం గురించి వివరించారు. ఇచ్చోడ లోని సిరిచెల్మ చౌర స్తా, అంబేద్కర్, కొమరం భీం చౌక్ లలో, కరపత్రాలను చిరు వ్యాపారులకు, పలు దుకాణా ల యజమానులకు అందజేశా రు. అనంతరం మార్కెట్ యా ర్డు లో జొన్న పంటను మార్కె ట్ కు తీసుకువచ్చిన రైతులకు అగ్ని ప్రమాదాలకు గల కారణా ల పై అవగాహన కల్పించారు. స్టేట్ వేర్ హౌస్ గోధాములలో అక్కడి సిబ్బందికి కూడా అవ గాహణ కల్పించారు. మండల కేంద్రం లో ఆర్టీసీ బస్టాండ్ వద్ద అగ్నిప్రమాదం జరిగినప్పుడు మేము దానిని అరికట్టేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపేం దుకు ఉన్నతాధికారుల ఆదేశా ల మేరకు డేమో నిర్వహించా రు. ఎంతో ఎత్తు వరకు నీటి ద్వారా డెమో నిర్వహిస్తుంటే ప్రజలు ఎంతో ఉత్సాహంగా ప్ర దర్శన ను తిలకించారు. ఈ కా ర్యక్రమంలో ఇన్చార్జి ఫైర్ ఆఫీ సర్ యం.అశోక్,లీడ్ ఫైర్ మెన్ దేవేందర్,ఫైర్ మెన్ లు విజయ్ కుమార్, అంజు, అచ్యుత్ రెడ్డి, డి పి ఓ ఆర్.శివాజీ తది తర సిబ్బంది పాల్గొన్నారు.






## ఏజెన్సీ గ్రామాల్లో త్రాగు నీటి సమస్యలను పరిష్కారించండీ

### ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి

### ఖుష్బూ గుప్తకు నివేదించిన గిరిజనులు

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 15, (ప్రజా జ్యోతి)** ఎండాకాలం మొదలుకాగానే ఏజెన్సీ గ్రామాల్లో త్రాగు నీటి సమస్య ఆదివాసీలను తీవ్రం గా పీడిస్తుందని తక్షణమే అధికారులు తాగు నీటి సమస్యలు పరిష్కరించాలని కోరారు. మంగళవారం జిల్లాలోని పలు గిరిజన గ్రామాలకు చెందిన ఆదివాసీ గిరిజనులు ఉట్నూర్ లోని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త ను కలిసి ఒక వినతి పత్రం సమర్పించారు. జిల్లాలో ని గాదిగూడ మండ లం పరిధిలోని బొజ్జు గూడ, రూపాపూర్(మోకశిగూడ), పర్సవాడ (బీ), ఇంద్రవెల్లీ మండలం పరిధిలోని మామిడి గూడ (బీ) %ఽ% (జీ) గ్రామాల్లో త్రాగు నీటి సమస్య తీవ్రంగా ఉందని, భూగర్భ జలాలు ఎం డిపోయి చేతి పంపులలో నీరు రాకపోవడంతో తాత్కాలికంగా ఇతరుల వ్యవసాయ బోర్ల నుండి నీరు తెచ్చుకుంటున్నా మని అన్నారు. మిషన్ భగీరథ నీరు రెండు బిందెలు వరకు మాత్రమే వస్తున్నాయని, ఆ నీ రు కూడా తాగడానికి అను కూ లంగా లేకుండా మట్టితో కలుషి తం అవుతున్నాయని వాపో యారు. ఆయా గ్రామాలకు జీయాలజిస్ట్ ల ద్వారా భూగ ర్భ జలాలను సర్వే చేయించి నీటి సౌకర్యం కల్పించడానికి బోర్లు మంజూరు చేయాలని తె లంగాణ ఆదివాసీ గిరిజన సం ఘం టిఏజిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆత్రం తనుష్ కోరా రు. వారి వెంట జిల్లా సహాయ కార్యదర్శి కోట్నక్ సక్కు, గ్రామ స్తులు పంద్ర నగేష్, పంద్రం ల చ్చు, కోట్నక్ లింగు, నగేష్, కు మ్ర విలాస్ తదితరులు పాల్గొ న్నారు.




## మహిళలకు ఉచితంగా శానిటరీ ప్యాడ్స్ పంపిణీ

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 15(, ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాలో మహిళల కు ఉచితంగా శానిటరీ ప్యాడ్స్ సరఫరా చేస్తున్నట్లు జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా తెలిపారు.కౌమార దశలో బాలికలకు మొదల య్యే ఋతుచక్రం స్వీయ పరి శుభ్రత గురించిన అవగాహన, సానిటరీ పాడ్స్ పంపిణీ కార్య క్రమాన్ని కలెక్టర్ రాజర్షి షా మంగళవారం ప్రభుత్వ బాలిక ల ఉన్నత పాఠశాల భుక్త పూర్ లో ప్రారంభించారు. పింకీష్ ఫౌండేషన్ వారు 33 ఉన్నత పాఠశాలలో ఏడు కళాశాలలో చదువుతున్న విద్యార్థినులకు రెండు నెలలకు సరిపడా ఒక్కొ క్కరికి రెండు ప్యాకెట్ల చొప్పున సానిటరీ పాడ్స్ ఉచితంగా సర ఫరా చేయడం జరిగిందని, ఈ కార్యక్రమం మూడు సంవత్స రాల పాటు కొనసాగిస్తామని పౌండేషన్ అధినేత అనిల్ గు ప్తా తెలిపారు. తదనంతరం క లెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన సభలో సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను కాలేజీ ప్రిన్సిపాల్ లను కేజీబీవీ స్పెష ల్ ఆఫీసర్లను ఆశా వర్కర్లను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడు తూ పాఠశాలలలో చదువు తున్న విద్యార్థులకే కాకుండా సమాజంలో ఉన్న ప్రతి మహి ళకు నారీ సమ్మాన్ పేరిట ఈ కార్యక్రమం కొనసాగుతుంద ని, ఈ వేసవిలో, ఋతు చక్రం పై అవగాహన అపోహల ని ర్మూలన, జరుగుతుందని, వేసవి తదనంతరం ఈ అవ గాహన పాఠశాలలలో పిల్లలకు పింకిషి ఫౌండేషన్ ద్వారా ఇ వ్వడం జరుగుతుందని ఫౌండే షన్ సెక్రటరీ శ్రీమతి శాలిని గుప్తా తెలిపారు.ఈ కార్యక్ర మం ముగిసే వరికి జిల్లాలోని విద్యార్థినులకు, జిల్లా వాసు లందరికీ ఈ రుతుచక్రం పై అ వగాహన కలిగి అపోహలు తొ లగి తమతమ గౌరవాన్ని పెం చుకొని స్వీయ పరిశుభ్రతతో భవిష్యత్తులో ఎటువంటి అనా రోగ్యం రాకుండా తమను తా ము కాపాడుకుంటారని అందు కు తమ సంస్థ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఇట్టి కా ర్యక్రమానికి జిల్లా ఇంటర్మీడి యట్ విద్యాధికారి గణేష్ జా దవ్ , విద్యాశాఖ అధికారి వి ద్యాశాఖ అధికారి శ్రీనివాస్ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్ , జిల్లా మహిళా శిశు సంక్షేమా ధికారిణి మిల్కా , డిప్యూటీ వైద్య ఆరోగ్య శాఖ అధికారిని సాధన డాక్టర్ శ్రీధర్ నీతి ఆయోగ్ రాహుల్ రాథోడ్ , వి ద్యా శాఖ అధికారులు నారా యణ శ్రీకాంత్ ఉదయ శ్రీ సు జాత కాల్ తదితరులు పా ల్గొ న్నారు. ఇంత చక్కటి కార్యక్ర మాన్ని తమ పాఠశాలలో ప్రా రంభించినందుకు పాఠశాల ప్ర ధానోపాధ్యాయులు రమేష్ రె డ్డి ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజాజ్యోతి పత్రికకు స్పందన కాలిన జొన్న పంట చేనును సందర్శించిన అధికారులు

### విద్యుత్ ఘాతంతోకాలిన రైతుల జొన్న పంట పొలం పరిశీలన చేసిన అధికారులు



**బజార్ హత్నూర్, ప్రజా జ్యోతి ఏప్రిల్ 15** బజార్ హత్నూర్ మండల కేంద్రానికి చెందిన కళ్లెం విట్టల్, కళ్లెం భూషణ్ అనే రైతుల జొన్న పంట పొలం గత ఆదివారం రోజు రాత్రి కరెంటు తీగల రాపిడి వల్ల రాలిపడ్డ నిప్పు కణాల కారణంగా అగ్ని ప్రమాదం సంబవించి పంట నష్టం జరిగింది. ఈ విషయం ప్రజా జ్యోతి దిన పత్రిక లో మంగళ వారం రోజు”కరెంటు షాట్ సర్క్యూరిటీతో చేతి కొచ్చిన జొన్న పంట అగ్ని పాలు “అనే శీర్షిక న ప్రచురణను గురి అయినది. దీనికి స్పందించిన రెవిన్యూ, వ్యవసాయ అధి కారులు నూర్ సింగ్, ఏ ఇ ఓ సంతోష్ లు మంగళవారం రోజు రైతుల జొన్న పంట పొలంలకు వెళ్లి పరిశీలన చేశారు.విచారణ చేసి నష్టం అంచనా కట్టి ప్రభుత్వం తెల్పి న్యాయం జరుగునట్లు తగిన ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

# నెన్నెల తహశీల్దార్ ఎదుట నేరస్తుల బైండోవర్





**బెల్లంపల్లి, ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి)** నెన్నెల పోలీస్ స్టేషన్ పరిధిలోని పలువురు నేరస్తులను మంగళవారం తహశీల్దార్ ఎదుట పోలీసులు బైండోవర్ చేశారు. పేకాట కేసులో అరెస్ట్ అయిన ఐదుగురు, గంజాయి కేసులో అరెస్ట్ అయిన మరో నలుగురు నిందితులను ముందు మంచి ప్రవర్తనతో ఉండాలని బైండోవర్ చేసినట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు. నేరస్తులు తమ పాత ప్రవృత్తిని మార్చుకోవాలని ఆయన సూచించారు.




## శ్రీ కృష్ణవేణి హై స్కూల్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్స్ ఉత్సవాలు

### విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడమే ప్రధాన ధ్యేయం

### వారిని ప్రోత్సహించేందుకే వివిధ పోటీల నిర్వహణ అన్న ప్రిన్సిపల్ దేవన్న

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా నస్పూర్ విద్యానగర్ పరిధిలోని శ్రీ కృష్ణవేణి హై స్కూల్ లో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ ను ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం ప్రిన్సిపాల్ దేవన్న మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుండే విద్యతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహిస్తున్నామని చెప్పారు. అదేవిధంగా మెదడుకు పదును పెట్టే చెకుముకి టాలెంట్ టెస్ట్ లాంటి పోటీలు సైతం నిర్వహిస్తున్నామని ప్రిన్సిపల్ దేవన్న స్పష్టం చేశారు. వీటితో పాటు కరాటే, యోగా లాంటి వివిధ కార్యక్రమాలలో కూడా విద్యార్థులను ప్రోత్సహించడమే కాకుండా వారి టాలెంట్ గుర్తించేందుకు సాధన చేస్తున్నామని ఆయన వివరించారు. అంతేకాకుండా పోటీల్లో రాణిస్తున్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు(సర్టిఫికెట్స్) ఇవ్వడం జరుగుతుందని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ దేవన్న మాట్లాడుతూ సమ్మర్ హాలిడేస్ లలో పిల్లలను ఒక కంట కనిపెడుతూ ఉండాలని సూచించారు. ఎండ తీవ్రత అధికంగా ఉండడం వల్ల పిల్లలు ఎండకు బయటికి వెళితే ఎండ దెబ్బ తాకి వివిధ అనారోగ్యాల బారిన పడతారని అందుకే విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వేసవి కాలం ముగిసే వరకు పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## పునర్జన్మ అందిస్తున్న 108 సిబ్బంది

### కొన ఊపిరితో కొట్టుకుంటున్న ప్రాణాలను బ్రతికించి సంఘటనలెన్నో..

### ఆపత్కాలంలో ఆపద్బాంధవులు...

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి):** ఆపద వచ్చింది అనే సమాచారం అందుకోగానే కుయ్ కుయ్ మంటూ సకాలంలో ఘటన స్థలానికి చేరుకుని పైలెట్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ సంయుక్తంగా ప్రథమ చికిత్స అందించి అంతే వేగంతో దగ్గరలోని ఆసుపత్రికి చేర్చి కొన ఊపిరితో కొట్టుకుంటున్న ప్రాణాలను తిరిగి బ్రతికించిన సంఘటనలు ఎన్నో ఎన్నెన్నో.ఆపదలో ఉన్న వారికి ఆపద్బాంధవులుగా ఉంటూ వీరు అందించే సేవలు మరువలేనివి.దేవుడు జన్మ ఇస్తే 108 సిబ్బంది పునర్జన్మను అందిస్తున్నారు అనడంలో అతిశయోక్తి లేదు.దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆ రోజు ప్రవేశ పెట్టిన ఈ సంక్షేమ పథకం లక్షలాది ప్రాణాలను కాపాడింది అనడంలో ఎలాంటి సందేహం లేదు.దేశంలో ఇప్పటి వరకు అనేక ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన పథకాలలో 108 పథకం అత్యుత్తమ సంక్షేమ పథకంగా చెప్పుకోవచ్చు.ఇంత గొప్ప పథకం ప్రవేశ పెట్టిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కి, ఈ పథకాన్ని ఎన్ని అవరోధాలు ఎదురైనా తట్టుకొని కొనసాగిస్తున్న ప్రభుత్వాలకు, ఈ సంక్షేమ పథకంలో భాగస్వాములై విశిష్ట సేవలు అందిస్తున్న సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేస్తూ 108 లో పనిచేసే సిబ్బందికి మరిన్ని మెరుగైన ప్రోత్సాహకాలు అందించాలని ప్రస్తుత ప్రభుత్వాన్ని కోరుకుందాం.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు






**బెల్లంపల్లి, ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి)** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మంగళవారం రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 10 రోజుల జయంతి వేడుకలలో భాగంగా పట్టణ అధ్యక్షురాలు దార కళ్యాణి ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలో బజార్ ఏరియా జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో భారత రాజ్యాంగ పీఠికను మాజీ ఎమ్మెల్యే అమురాజుల శ్రీదేవి ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడి రమేష్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి కోడి సురేష్ , నాయకులు జీదుల రాములు, రాపర్తి సదానందం, గీసరాములు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## పోగొట్టుకున్న ఫోన్ అందజేత

**బెల్లంపల్లి, ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి పట్టణానికి చెందిన లక్ష్మీనారాయణ తన నిజాయితీని చాటుకున్నాడు. తనకు రోడ్డుపై దొరికిన సుమారు లక్ష రూపాయల విలువైన ఐఫోన్ మొబైల్ ను నిజాయితీగా తాళ్ల గురిజాల ఎస్సై రమేష్ మంగళవారం రోజున అప్పగించారు. వాంకిడికి చెందిన శ్రీకాంత్ మొబైల్ గా పోలీసులు గుర్తించి అతడిని పోలీస్ స్టేషన్ పిలిపించి ఫోన్ అప్పగించారు. ఈ క్రమంలో లక్ష్మీనారాయణ నిజాయితీని పలువుగా అభినందించారు.



## భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

### జిల్లా కార్యదర్శి జాడిపోషం

**బెల్లంపల్లి, ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం గంగారాం విజ్ఞాన్ భవన్ సిపిఐ కార్యాలయం లో భవణ నిర్మాణ కార్మిక సంఘం, బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి జాడి పోశం అధ్వర్యం లో రాష్ట్ర 4వ మహాసభల వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ జరిగినది, ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ నెల తేదీ 21మరియు 22 ఏప్రిల్ 2025 శంషాబాద్, రంగారెడ్డి జిల్లా లో జరుగుతుంది కావున కార్మికులంతా అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వెంకన్న మాట్లాడుతూ కార్మికుల సమస్యపై మరియు సమస్యల నిర్మూలన పై సూచనలు ఇస్తారని కనుక ప్రతి ఒక్క కార్మికుడు రావాల్సిందిగా కోరడం జరిగింది, జిల్లా ఉపాధ్యక్షులు కొంకుల రాజేష్ మాట్లాడుతూ ఈ నిర్మాణ రంగంలో భారతదేశ వ్యాప్తంగా 10 కోట్లకు పైగా కార్మికులు పనిచేస్తున్నారు, ప్రభుత్వాలు మారిన కార్మికుల సమస్యలు అపరిసుకృతం గానే ఉన్నాయి కనుక సంఘటిత ఉద్యమాల ద్వారానే పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని, నిర్మాణ పనుల నుండి ఒక్క శాతం సిస్సు వసూలు చేసి కార్మిక సంక్షేమానికి ఉపయోగించాలని సెస్సు చట్టం నిర్దేశించబడినదని కానీ కార్మికులకు సరైన లబ్ధి చేకూరడంలో జాప్యం జరుగుతుందని ఇలాంటి జాప్యలకు తావివ్వకుండా కార్మికుల సంక్షేమానికి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఆడపు రాజమౌళి, మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, బికేఎంయు జాతీయ సమితి సభ్యులు అక్క పెల్లి బాపు, పట్టణ కార్యవర్గ సభ్యులు రత్నం రాజం, నాయకులు కూన సాయి, ముస్తఫా, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.



## రిఫ్రెషర్ కోర్స్ పూర్తిచేసిన డాక్టర్ కాంపల్లి శంకర్

### హర్షం వ్యక్తం చేసిన కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఐక్యూఏసి కోఆర్డినేటర్ మరియు అధ్యాపకులు

**బెల్లంపల్లి, ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కాంపల్లి శంకర్ మాలవ్య మిషన్ టీచర్ ట్రైనింగ్ సెంటర్ శ్రీ రామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీ వారు నిర్వహించిన మూడవ ఆన్లైన్ రిఫరెన్సర్ కోర్స్ అకౌంటింగ్ అండ్ టాక్సేషన్ పై రెండు వారాలపాటు శిక్షణ పొంది వారు నిర్వహించిన పరీక్ష లో ఉత్తీర్ణత సాధించి ఏ గ్రేడును సాధించడం జరిగినది రిఫ్రెషర్ శిక్షణ అనేది అకౌంటింగ్ అండ్ టాక్సేషన్ రంగంలో నైపుణ్యాలు మరియు పరిజ్ఞానాన్ని మార్చిన ప్రమాణానికి నవీకరించే ఉద్దేశ్యంతో లేదా ఉపయోగాల కొరత కారణంగా ఎటువంటి ముఖ్యమైన నైపుణ్యాలు లేదా జ్ఞానాన్ని కోల్పోకుండా ఉండేలా అవకాశం కల్పించే ఉద్దేశ్యంతో ఇప్పటికే అర్హత ఉన్న లేదా గతంలో సమర్థుడిగా అంచనా వేయబడిన వ్యక్తి తీసుకున్న రీట్రైనింగ్ యొక్క ఉద్దేశంతో డాక్టర్ కాంపల్లి శంకర్ ఏ గ్రేడ్ సాధించారు ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ మేడ తిరుపతి ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ బొంకూరి అసిస్టెంట్ ప్రొఫెసర్లు అధ్యాపకులు నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు డాక్టర్ కాంపల్లి శంకర్ నీ అభినందించారు రిఫ్రిషియేట్ కోర్సులో ఏ గ్రేడ్ సాధించడం పట్ల ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ షికా గుప్తా ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ అలోక్ కుమార్ ప్రొఫెసర్ సిమ్రిత్త్ కౌర్ డాక్టర్ కాంపల్లి శంకర్ నీ అభినందించారు.

# పారదర్శకంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు

మొదటి పేజీ తరువాయి...

తెలిపారు. ఈ క్రమంలో రామకృష్ణాపూర్, బి-జోన్ ప్రాంత వాసుల చిరకాల వాంఛ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ రైల్వే ఓవర్రెడ్జి ద్వారా వాహన రాకపోకలు, ప్రయాణం సులభతరం అవుతుందని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టి అమలు చేయడం జరుగుతుందని, సింగరేణి కార్మికుల పెన్షన్ పెంపొందించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. ఎన్నికలలో గెలిచిన 3 నెలల్లో వంతెనను ప్రారంభించాలనే ధృఢ సంకల్పంతో గుత్తేదారుకి రావలసిన నిధులు, భూ నిర్వాసితులకు అందవలసిన పరిహారం అంశాలను వేగవంతం చేసి పనులు త్వరగా పూర్తి చేసి వంతెన ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని రహదారులు, మురుగుకాలువలు, మంచినీటి సౌకర్యం కొరకు ప్రత్యేక నిధులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని, విద్య, వైద్య రంగానికి పెద్ద పీట వేస్తామని తెలిపారు. నిరుపేదలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఉచితంగా సన్న బియ్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకు వంట గ్యాస్ ఇవ్వడంతో పాటు నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంగా రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా 50 వేల రూపాయల నుండి 4 లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం అందించి రాయితీతో పాటు రుణ సదు-పాయం కల్పించడం జరుగుతుందని తెలిపారు. అర్హత గల ప్రతి అభ్యర్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మట్లాడుతూ రవీంద్రఖని మంచిర్యాల మధ్య గల క్యాతన్ పల్లి ప్రాంతంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రారంభించడంతో ప్రజల కష్టాలు తీరనున్నాయని, రాకపోకలు సులభతరం కాగా ప్రయాణం సుఖవంతంగా జరుగుతుందని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం అటవీ శాఖ అనుమతులు పొంది జాతీయ రహదారి 363లో ప్రమాద ప్రాంతాలను గుర్తించి రోడ్డు భద్రతా నియమాలలో వాహనదారులకు



తెలిసే విధంగా సూచికలు ఏర్పాటు చేయంతో పాటు అతి వేగం వల్ల కలిగే నష్టాలను, రోడ్డు భద్రతా నియమాలు పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. క్యాతన్పల్లి పరిధిలోని ఇంటింటికి త్రాగునీరు సరఫరా చేసే విధంగా 27 కోట్ల రూపాయలు డి.ఎం.ఎఫ్.టి., ఇతర నిధుల ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని లే-అవుట్ కలిగిన భూములలో జరిగే నిర్మాణాలకు మాత్రమే అనుమతులు జారీ చేసి విద్యుత్, నల్లా కనెక్షన్లు అందించడం జరుగుతుందని, మున్సిపల్ ప్రణాళికను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. నిరుపేదలకు చౌకధరల దుకాణాల ద్వారా ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సన్నబియ్యంను విక్రయించకుండా లబ్ధిదారులు వినియోగించుకోవాలని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా అర్హత గల నిరుద్యోగ యువత స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందని, ఈ పథకంలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ఎంపిక పూర్తి పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు. పేద ప్రజలకు గూడు కల్పించాలను ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హత గల నిరుపేద లబ్దిదారులకు మాత్రమే ఇండ్లను కేటాయించడం జరుగుతుందని, ఈ క్రమంలో పదవీ విరమణ పొందిన సింగరేణి కార్మికులు తమ పెన్షన్ వివరాలు సమర్పించాలని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో నూతన రేషన్ కార్డు కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుందని, ఇంతకు ముందు రేషన్కార్డు కలిగి ఉన్నట్లయితే సంబంధిత అభ్యర్థుల ఆధార్కార్డు అనుసంధానం కలిగి ఉంటుందని, అట్టి అభ్యర్థులు నూతన కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్నట్లయితే తిరస్కరించడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ, మున్సిపల్, సంబంధిత శాఖల అధికారులతో మండల స్థాయి బృందాన్ని ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను 100 శాతం పారదర్శకంగా చేపట్టడం జరుగుతుందని, అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ ఫలాలు అందించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమలో రోడ్లు-భవనాల శాఖ డి.ఈ. ఈ. సిహెచ్. రమేష్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# దశాబ్దాల కల సకారం

### క్యాతనపల్లి రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జ్ ప్రారంబం
### చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 15,(ప్రజాజ్యోతి):** క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రజల దశాబ్దాల కళ నేడు నెరవేరింది. క్యాతనపల్లి రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి ప్రారంభమైన వేల పుర ప్రజానీకం మురిసింది. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశి కృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథులుగా హాజరై బ్రిడ్జిని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎంపీ వంశి కృష్ణ మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రచారంలో భాగంగా ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు బ్రిడ్జి సమస్య ప్రధాన అంశంగా ఉండేదని, ఎమ్మెల్యే గా వివేక్ గెలిచిన సంవత్సర కాలంలో బ్రిడ్జి పనులు పూర్తి చేస్తామని ఇచ్చిన మాటప్రకారం ప్రజల కోరిక నెరవేర్చామని తెలిపారు. కరోనా సమయంలో నిలిచిన అజ్ని ప్యాసింజర్ రైలును పునరుద్ధరించడం జరిగిందని పేర్కొన్నారు. సింగరేణిలో కాక వెంకటస్వామి మొదలు పెట్టిన పెన్షన్ స్కీంను నేడు పది వెలకు పెంచాలని సంబంధిత మంత్రికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, త్వరలోనే పెన్షన్ పెరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే అ్న రైలును రవీంద్రకఖని రైల్వే స్టేషన్ లో నిలుపుదల చేస్తామని పేర్కొన్నారు. అనంతరం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వేంకటస్వామి మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచిన మూడు నెలల్లోనే బ్రిడ్జిని ప్రారంభించాలని దృఢంగా ఉన్నప్పట్టికీ గుత్తేదారుడుకి రావల్సిన నిధులు, భూ





నిర్వాసితులకు అందాల్సిన నష్ట పరిహారం పూర్తి స్థాయిలో రాకపోవడంతో కొంత ఆలస్యమైందని, వెంటనే వారికి రావల్సిన నిధులు మంజూరు చేయించి పనులను వేగవంతం చేయడం, బ్రిడ్జిని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ మున్సిపాలిటీలో రోడ్లు, డ్రెయినేజీలు, మంచినీటి సౌకర్యార్థం కొరకు స్పెషల్ డెవలప్మెంట్ నిధులు మంజూరు చేపించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామని తెలిపారు. అలాగే విద్యా, వైద్య రంగానికి పెద్ద పీట వేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో రెండు వంద కోట్ల రూపాయలతో నూతన ఓరవడితో విద్యాలయాన్ని నిర్మిస్తామని తెలియజేశారు. అలాగే సన్నబియ్యం, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, ఐదు వందల రూపాయలకే వంట గ్యాస్ ఇవ్వడంతో పాటు, రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువకులకు నాల్గు లక్షల రూపాయల రుణాలను త్వరలోనే మంజూరు చేస్తానని, ప్రతి నిరుద్యోగి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, టిపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి, అధికార ప్రతినిధి శ్రీనివాస్, క్యాతనపల్లి మున్సిపల్ కమీషనర్ జి రాజు, మాజీ చైర్మన్ జంగం కళ, వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, నాయకులు గాండ్ల సమ్మయ్య, అబ్దుల్ అజీజ్, యాకూబ్ అలీ, నీలం శ్రీనివాస్ గౌడ్, పలిగిరి కనకరాజు, ఎస్సి సెల్ జిల్లా కన్వినర్ మారేపెల్లి రాజయ్య, మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.